GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 335 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 29-07-2024 | పేజీలు : 4

కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డికి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా,జులై 28, హైదరాబాద్బ్యూరో :
దివంగత కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ ఆయనకు ఆదివారం నివాళు లర్పించారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో రేవంత్ తన కుటుంబ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీసిన సెల్లార్ చదువులు

ముగ్గురు సివిల్స్ కోచింగ్ విద్యార్థుల మృతి

కోచింగ్ సెంటర్ లైబ్రరీ లోకి నీరు

తెలుగు రాష్ట్రలలో సెల్లార్ కార్పొరేట్ విద్య

టీ మీడియా,జులై 28,ఢిల్లీ /హైదరాబాద్ బ్యూరో :
దేశ రాజ దాని ఢిల్లీ లొ శనివారం రాత్రి జరిగిన సెల్లార్ చదువు ల మరణాలు దేశ వ్యాప్తంగా ఉన్న పట్టణ ప్రాణాలీక విభాగాల పని తీరు,అవినీతి కి అద్దం పడుతున్నయి. సెల్లా ర్ లొ కోచింగ్ సేంటర్ ల లైబ్రరి 150మంది తో సిట్టిం గ నిర్వహించడం వెనుక భారీ స్కామ్ ఉంది అనేది తెలుస్తోంది. ఢిల్లీలొ చనిపోయిన విద్యార్థులు లొ హైద్రాబాద్ యువతీ ఉంది.పార్కింగ్ కి వినియోగించు కోవాల్సిన సెల్లర్ వాణిజ్య అవసరం ల కోసం వాడటం రెండు తెలుగు రాష్ట్ర ల లోను భారీగా ఉంది.ముఖ్యం గ కార్పొరేట్ విద్య సంస్థ లు గా ఉన్నశ్రీచైతన్య,నారాయణ,కృష్ణ వేణి, ల తో పాటు ఖమ్మం లాంటి చోట మినీ కార్పొరేట్ సంస్థ లుగా ఉన్న పలు విద్య సంస్థ లు సెల్లర్ లొ క్లాస్ లు నిర్వహిస్తున్న యి.ఢిల్లీ రావ్స్ కోచింగ్ సెంటర్ ఘటనపై విద్యార్థి లోకం భగ్గుమంటోంది. కోచింగ్ సెంటర్ సెల్లార్‌లో వరదనీటిలో మునిగి ముగ్గురు విద్యార్థులు చనిపోవడానికి నిర్వాహకులే కారణమంటూ స్టూడెంట్స్ భారీ ఆందోళన చేపట్టారు. కరోల్‌బాట్ మెట్రో స్టేషన్ దగ్గర విద్యార్థులు బైఠాయించారు. దీంతో పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. కరోల్‌బాగ్ మెట్రోస్టేషన్‌ను ముట్టడించిన వందలాదిమంది విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది ప్రమాదం కాదని , కోచింగ్ సెంటర్ నిర్వాహకులు , అధికారులు చేసిన హత్యలేనని విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.రావ్స్ కోచింగ్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు చనిపోయారు. ఇప్పటికే కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఇద్దరిని అరెస్ట్ చేశారు పోలీసులు. కోచింగ్ సెంటర్ దగ్గర విద్యార్థుల ఆందోళనతో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. సహచరుల మృతిపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి ఆతిషి.. నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించారు.శనివారం సాయంత్రం రాజేంద్రనగర్ ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో వర్షపు నీటితో రావ్స్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ సెల్లార్ మునిగిపోయింది. సెల్లార్‌లో లైబ్రరీలో చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు చనిపోయారు. రాత్రి 7 గంటల సమయంలోనే తాము నీటిలో చిక్కుకున్నామంటూ పలువురు అభ్యర్థులు ఫైర్ స్టేషన్‌కు కాల్ చేశారు. కాని ఫైర్ సిబ్బంది రాడానికి ఆలస్యమైంది. ట్రాఫిక్ కారణంగా రెండు గంటల ఆలస్యంగా రావడంతో.. అప్పటికే నీటిలో చిక్కుకున్న వారిలో ఒకరు చనిపోయారు. పోలీసులు అక్కడకు వచ్చినా.. కొందరినే రక్షించగలిగారు. ఫైర్ సిబ్బందితోపాటు.. %చీణ=ఖీ% కూడా అక్కడకు చేరుకుని కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ నుంచి నీటిని తోడే ప్రక్రియ ప్రారంభించారు. దాదాపు ఐదు గంటల పాటు శ్రమించినా%ఠ% ముగ్గురు అభ్యర్థుల్ని కాపాడలేకపోయారు.రావ్స్ కోచింగ్ సెంటర్ రోడ్డు కంటే కిందకు ఉండటంతో.. వరద నీరు భారీగా వచ్చి చేరింది. వరద వస్తున్న సమయంలో సెల్లార్‌లోని లైబ్రరీలో దాదాపు 30మంది ఉన్నట్లు సివిల్ సర్వీస్ అభ్యర్థులు చెబుతున్నారు. చాలామంది వరద నుంచి తప్పించుకున్నా.. ముగ్గురు మాత్రం సెల్లార్‌లో చిక్కుకుని బయటకు రాలేక చనిపోయారు. వర్షం, వరదతో.. షార్ట్ సర్క్యూట్ కారణంగా.. లైబ్రరీలో బయోమెట్రిక్ డోర్స్ క్లోజ్ అయ్యాయని.. ప్రమాదం నుంచి బయటపడ్డవారు చెబుతున్నారు.మృతుల్లో ఒకరు సింగరేణి మేనేజర్ కూతురు తాన్య సోనిగా గుర్తించారు. తాన్య స్వస్థలం బీహార్. మరో ఇద్దరు యూపీ, కేరళకు చెందిన అభ్యర్థులుగా పోలీసులు తేల్చారు. తాన్య మృతితో ఆమె తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.నిబంధనల ప్రకారం సెల్లార్ పార్కింగ్ అవసరాలకు మాత్రమే వాడుకోవాలి. సెల్లార్‌లో లైబ్రరీలు, క్యాంటీన్‌లు ఏర్పాటు చేయొద్దు. సెల్లార్స్‌లో నివాసం కూడా ఉండొద్దు. పార్కింగ్‌కు తప్ప.. కమర్షియల్‌గా సెల్లార్స్ అస్సలు వాడొద్దు. బిల్డింగ్ కోడ్ కూడా ఇదే చెప్తోంది. అయినా.. నిబంధనలు ఎవ్వరూ పాటించడం లేదు. వాహనాల పార్కింగ్ అంతా రోడ్లపై చేస్తూ.. రూల్స్ విరుద్ధంగా లైబ్రరీలు, ఇతర అవసరాలకు సెల్లార్స్ వినియోగిస్తున్నారు. దీంతో రావ్స్ కోచింగ్ సెంటర్‌లాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలా కోచింగ్ సెంటర్లలో సెల్లార్స్‌లో లైబ్రరీలు ఉన్నాయని స్టూడెంట్స్ చెబుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా.. ఎవ్వరూ పట్టించుకోరని.. ఏదైనా ఇన్సిడెంట్ జరిగినప్పుడు హడావుడి చేస్తారే తప్ప ఆ తర్వాత అంతా షరా మామూలే అనే వాదనలు స్టూడెంట్స్ నుంచి వినిపిస్తున్నాయి.సివిల్స్ అభ్యర్థుల మృతిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో కోచింగ్ సెంటర్‌లో వరదలతో మృతిచెందిన.. సికింద్రాబాద్ యువతి తన్యా సోని తండ్రికి ఫోన్ చేశారు. ఫోన్‌లో విజయ్‌కుమార్‌ను పరామర్శించారు.ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటన బాధాకరమన్నారు ఎమ్మెల్యే రాజాసింగ్. హైదరాబాద్‌లోనూ నిబంధనలకు విరుద్ధంగా నడిచే కోచింగ్ సెంటర్లు చాలా ఉన్నాయని చెప్పారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతికి పాల్పడి.. అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు రాజాసింగ్.

ఖమ్మంలొ కార్పొరేట్ విద్య సంస్థ సెల్లర్ విద్య కేంద్రం

బాధ్యతా రాహిత్యమే ప్రధాన కారణం : రాహుల్ గాంధీ

టీ మీడియా,జులై 28,ఢిల్లీ:
ఢిల్లీలోని రాజిందర్ నగర్‌లో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద పోటెత్తి సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. ఈ నేపథ్యంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ ఘటన వ్యవస్థల సంయుక్త వైఫల్యం. అసురక్షిత నిర్మాణం, పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, సంస్థల బాధ్యతారాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతీ పౌరుడి హక్కు, దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత" అని రాహుల్ 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు. కాగా ఢిల్లీ పోలీసులు ఆదివారం కోచింగ్ సెంటర్ యజమాని, సమన్వయకర్తను అదుపులోకి తీసుకున్నారు.

ఢిల్లీ కోచింగ్ సెంటర్ విపత్తుపై ముఖ్యమంత్రి ఆరా

మిగతా 4లో..

అభివృద్ధి పనులు కు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

సకాలంలో పూర్తి కి ఆదేశాలు

టీ మీడియా,జులై 28,కూసుమంచి:
మండలంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపనలు చేశారు. పాలేరులో రూ. 15.00 లక్షల అంచనా వ్యయంతో 3 సైడ్ కాల్వల నిర్మాణం, రూ. 180.00 లక్షల అంచనా వ్యయంతో తుర్కగూడెం గ్రామంలో తుర్కగూడెం నుండి చింతలతాండ వరకు బిటి రోడ్ నిర్మాణం, రూ. 108.00 లక్షల అంచనా వ్యయంతో కిష్టాపురం గ్రామంలో తుర్కగూడెం నుండి కిష్టాపురం వరకు బిటి రోడ్ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.

మిగతా 3లో..

జనరల్ ఆసుపత్రిలో మంత్రి తుమ్మల ఆకస్మిక తనిఖీలు

టీ మీడియా, జులై 28,ఖమ్మం:
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం తిరిగి పరిష్కరించారు. మాతా శిశు కేంద్ర%శీ% ఎదుట ఉన్న నిలువ మురుగును తక్షమే పరిశుభ్రం చేయాలనీ మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. వైద్యులు ప్రతిక్షణం బాధితులకు అందుబాటులో ఉండాలని వారి పట్ల అసహనం తో మాట్లాడొద్దని, రోగులతో స్నేహపూర్వకంగా ఉండి మెరుగని వైద్యం అందించాలని అన్నారు.హాస్పటల్లో మందుల కొరత లేకుండా కలెక్టర్ ఆదేశాలు జరిగిన అలాగే వైద్యుల కొరత లేకుండా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారని వైద్యులకు తెలిపారు. అన్నారు. మెడికల్ డిప్యూటీ సూపర్డెంట్ బి కిరణ్ కుమార్ హాస్పిటల్లో 600పడకలకు శాంక్షన్ ఉంటే 450 పడకలే ఉన్నాయని పర్మిషన్ ఉన్నదని అడగగా,6వందల పడకల ఆసుపత్రి ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

చెల్లిపై అత్యాచారం, తల్లి ముందే హత్య

-వెలుగులోకి దిగ్భ్రాంతికర విషయాలు..

టీ మీడియా,జులై 28, మధ్యప్రదేశ్ :
మధ్యప్రదేశ్ రేవాలో జరిగిన అత్యాచార ఘటన సంచలనం రేపుతోంది. 13 ఏళ్ల బాలుడు, 9 ఏళ్ల చెల్లిపై అత్యాచారం చేసి హత్య చేశాడు.

మిగతా 4లో..

కుండపోత వర్షాలు

3లో.

- 18 గ్రామాలకు తెగిపోయిన సంబంధాలు

Proud to announce that
UGC, JNTUH & TGSCHE conferred
AUTONOMOUS
Status For 10 Years (2024-25 to 2033-34)

Sri GUNDALA (RJC) KRISHNA
Chairman: SBIT & RJC
Former Chairman AMC, Khammam

TGEAPCET

College Code :	SBIT	College Name :	SWARNA BHARATHI INSTITUTE OF SCI AND TECHNOLOGY AUTONOMOUS
Co-Education:	COED	Minority Status :	NA
Region:	OU	Aided/Unaided :	UNAIDED
Type of College:	PVT	Phone No :	8712112331
Address of the College :	PAKABANDA KHAMMAM 507002		
Place of the College :	KHAMMAM	Hostel Availability :	Not Available
District in which located :	KHAMMAM	Year of Establishment :	2003
Email ID :	principal[at]sbit.ac.in	Affilited to :	JNTUH
For more details about the Institute, Visit Website :	www.sbit.ac.in		

Courses Offered:

S.No	Branch Code	Branch Name	Intake (Convenor Seats)	Fee	Self Finance Programme
1	CSD	COMPUTER SCIENCE AND ENGINEERING (DATA SCIENCE)	46	66700	N
2	CSE	COMPUTER SCIENCE AND ENGINEERING	139	66700	N
3	CSM	COMPUTER SCIENCE AND ENGINEERING (ARTIFICIAL INTELLIGENCE AND MACHINE LEARNING)	93	66700	N
4	ECE	ELECTRONICS AND COMMUNICATION ENGINEERING	92	66700	N
5	EEE	ELECTRICAL AND ELECTRONICS ENGINEERING	46	66700	N

SBIT
SWARNA BHARATHI
INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY
HOSTEL FACILITY FOR GIRLS IN CAMPUS

B.Tech | MBA | Polytechnic
M.Tech | MCA | BCA, BBA

గోదావరి మహోగ్రరూపం..

• లంక గ్రామాలు విలవిల

టి మీడియా, జూలై 28,. ఏలూరు:

గోదావరి మహోగ్రరూపం దాల్చడంతో ఉభయగోదావరి జిల్లాలోని లంక గ్రామాలు విలవిలలాడుతున్నాయి. ఏలూరుజిల్లా కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో గుట్టలపై తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు ముంపు బాధితులు. పలువురిని పునరావాస కేంద్రాలకు తరలించారు. ముంపు బాధితులకు 3వేల రూపాయల ఆర్థికసాయం అందించనున్నారు అధికారులు. నగదుతోపాటు 25 కిలోల బియ్యం, కందిపప్పు, లీటరు మంచినూనె, కూరగాయలు కూడా అందించనున్నారు. గోదావరి వరదనీరు పోటెత్తడంతో కుకునూరు-భద్రాచలం ప్రధాన రహదారి నీట మునిగింది. కోయిదా, కట్కూరు పంచాయతీ పరిధిలో 14 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలిగింది. మూడవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఇక యలమంచిలి మండలంలోని ముంపు గ్రామాలు కనకాయలంక- పెదలంక, దొడ్డిపట్ల, అబ్బిరాజుపాలెం, యలమంచిలి లంక గ్రామాల్లో పోలీసు కంట్రోలు రూమ్‌లు ఏర్పాటు చేశారు.మరోవైపు పశ్చిమగోదావరిజిల్లా దువ్వ-యనమదురు కాలువకు భారీగా వరదనీరు చేరడంతో తణుకు నియోజకవర్గంలో పలు గ్రామాలు నీటమునిగాయి. మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, నిమ్మ రామానాయుడు, కొలుసు పార్థసారధి, తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ ముంపు గ్రామాలను పరిశీలించారు. నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముంపు బాధితులకు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

మావోయిస్టుల వారోత్సవాలు

• నిఘా పెంచిన పోలీసులు

టీ మీడియా, జులై 28,ములుగు బ్యూరో :

ములుగు జిల్లా వెంకటాపురం తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కట్టడికి వ్యూహా త్మకంగా వ్యవహ రిస్తున్నారు మావోయిస్టుల మూలాలపై కన్నెడంతోపాటు భౌగోళిక అనుకూలతలను అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు జులై 28 నుంచి ఆగస్టు 3 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలు కొనసాగుతుండగా కట్టుదిట్టమైన నిగా పించారు . తెలంగాణ మహారాష్ట్ర సరిహ ద్దులలో గోదావరి పరివాహక ప్రాంతాలలో పోలీసులు నిఘా ఏర్పాటు చేసి జిల్లాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన వెంకటాపురం మండలంలోని యాకన్న గూడెం గ్రామ సమీపంలో వాహనాల తనిఖీలు సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతాల్లో . అదేవిధంగా నిత్యం మారుమూల ప్రాంతాలలో కూంబింగ్ చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు , సివిల్ ,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరంలో తగ్గుముఖం పట్టిన గోదావరి

టీ మీడియా,జులై 28,భూపాలపల్లి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ఈరోజు గోదావరి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ప్రాణహిత, గోదావరి ఉభ య నదులు తగ్గుముఖం పట్టాయి. నిన్నటి వరకు ఉగ్రరూపం దాల్చిన గోదా వరి, ప్రాణహిత నదులు కొంత శాంతించాయని, పుష్కర ఘాట్లను తాకుతూ ప్రవహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆదివారం 8.960 మీటర్ల మేర పుష్కర ఘాట్లను తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతుంది.అయినప్పటికి వర్షాలు పడుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మీ, మేడిగడ్డ బ్యారేజ్ కి 4,29,020 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా అంతే స్థాయిలో 85 గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు అధికారులు.

సాహిత్యం సమాజ హితం కోరుతుంది

టీ మీడియా, జులై 28, వనపర్తి బ్యూరో :

సాహిత్యం సమాజ హితాన్ని సామాజిక ప్రయోజనాన్ని కోరుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ప్రముఖ కవి రచయిత నాగవరం బాల్ రాం రచించిన రిఫ్లెక్షన్స్ పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం ఒక దేశ సంస్కృతిని ప్రతిబింబింపజేయడమే గాక మానసిక వికాసం, పరిణితిని కలిగిస్తుందని వివరించారు. నాగవరం బాల్ రాం గత యాభై ఏళ్లు తమ సాహిత్య జీవితంలో మనిషికి సమాజానికి సంబంధించిన అనేక అంశాలను వివిధ కోణాలలో విశ్లేషించి కవితలు రాశారని అన్నారు.సమాజంలో వివాదాలు, వివక్షలు లేకుండా ప్రశాంతంగా ఉండేలా మనిషి ఎదగాలనేది ఆయన ఆకాంక్షగ నిరంజన్ రెడ్డి తెలిపారు.
మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలోనూ సాహిత్య జీవితంలోనూ నాగవరం బాల్ రాం అజాత శత్రువుగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు.రిఫ్లెక్షన్స్ కవితలు నేటి తరం చదవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకుకు ఆ పుస్తకాలు జిల్లాలోని ప్రతి పాఠశాలకు అందజేసెలా తాను ఆర్థిక సాయం అందజేస్తానని అన్నారు. నిర్వాహకులు కవి, రచయిత బాల్ రాం ను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించారు.అతిథులుగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య ప్రముఖ వైద్యులు డా భూపేష్ కుమార్,సుజాతమ్మ కిరణ్ కుమార్, సత్తార్,చిన్న రాములు, కౌన్సిలర్స్ వాకిటి శ్రీధర్,నాగన్న,గులాం ఖాదర్ సాహితీ వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి వసపట్ల సుబ్బయ్య, డా.వీరయ్య బైరోజు చంద్ర శేఖర్,నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాసులు,వహీద్ ఖాన్, మద్దిలెటి తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి లో బోనాల సందడి

టీ మీడియా, జులై 28,కారేపల్లి :

కారేపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం బోనం ఎత్తారు. కారేపల్లి క్రాస్ రోడ్, దుబ్బతండా గ్రామాల్లో మహిళలు బోనాలతో ఊరేగింపు గా బొడ్రాయి, గ్రామదేవతల ఆలయాలకు చేరుకొని అభిషేకాలు, చేసి మొక్కులు చెల్లించుకున్నారు, దేవతలకు బోనాలు సమర్పించారు. ఈసందర్భంగా కారేపల్లి క్రాస్ రోడ్ లోని ఎర్రమ్మ తల్లి ఆలయంకు మాజీ వార్డు సభ్యులు సిద్ధంశెట్టి చిన్న నాగయ్య(ట్రాక్టర్ మెకానిక్) మైకుసెట్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమలలో ఎర్రమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించాలి

టీ మీడియా,జులై 28 ,పెద్ద దోర్నాల :

పెద్ద దోర్నాలమండలంలోని స్థానిక ఏకలవ్య ఆద ర్శ గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థులు నీటి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉన్నట్టుండి శనివారం బోరు బావిలో భూగర్భ జలాలు అడుగంటడంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆదర్శ గురుకుల పాఠశాలలలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 443 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రధానంగా బాలికలు అధిక సంఖ్యల్లో ఉండడంతో మరుగుదొడ్లు నిర్వ హణ, దుస్తులు శుభ్రంచేసుకునేందుకు ప్రధానంగా తాగునీరు లభించక ఇబ్బందులు పడుతున్నారు. కళాశాలలో సీబీఎస్ఈ సిలబస్ విధానంలో కొనసాగే విద్యాలయంలో ఇటీవలే ప్రిన్సిపాల్‌తో సహా అందరూ కొత్తవారు ఉత్తరాది నుండి బదిలీపై వచ్చారు. తెలుగు తెలియక పోవడంతో పాటు స్థానికులతో పరిచ యాలు లేక ఉన్నపళంగా నీటి ఇబ్బందులు ఎదరుకావడంతో ఏమి చేయాలో తెలియక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొందరి సూచనల మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈని సంప్ర దించారు. ట్యాంకర్ల కోసం ప్రభు త్వం అనుమతులు పొందాల్సి ఉందని ఆయన చెప్పారు. అయినా విద్యార్థుల అత్యవసరం కోసం ట్యాంకరుతో రెండు ట్రిప్పులు సరఫరా చేయించారు. కాని అవి సరిపోవని రోజుకు 6 నుంచి 8 ట్రిప్పులు అవసరమవుతాయని కళాశాల యాజమాన్యం చెబుతోంది. గత ఏడాదిలో కూడా రోజుకు 8 ట్రిప్పులు సరఫరా చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన నీటి ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు, అధ్యాపకులు కోరుతున్నా రు.

మారథాన్ పోటీలో సత్తా చాటిన పోలీసులు

టీ మీడియా, జులై 28,కారేపల్లి:

సిద్దిపేటలో ఆదివారం జరిగిన హాఫ్ మారథాన్ పోటీ లో కారేపల్లి పోలీసులు సత్తా చాటారు. మారథాన్ 21.1 కిలోమీటర్ల పరుగు పందెంలో కారేపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్స్ వెంకన్న, సీతారాములు, రమేష్ లు విజయవంతంగా పూర్తి చేసి నిర్వహకుల నుండి మెడల్స్ పొందారు. మారథాన్ పోటీలో సత్తా చాటిన పోలీసు సిబ్బందిని సీఐ తిరుపతి రెడ్డి, ఎస్సై రాజారాం లు అభినందించారు.

విద్యుత్ శాఖ - రైతు పొలంబాట

టీ మీడియా, జూలై 28, ముదిగొండ :

గౌరవ సీఎండ TGNPDCL ఆదేశాల ప్రకారం, మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం 28 7 2024న "విద్యుత్ శాఖ - పొలంబాట" కార్యక్రమాన్ని, రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. సుమారుగా 30 మంది రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "విద్యుత్ శాఖ - పొలం బాట" ముఖ్య ఉద్దేశాన్ని %ూజు% సురేందర్ వివరిస్తూ 1) వంగిన స్తంభాలను సరి చేయడం 2)విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు మార్చడం 3)కిందకు వేలాడుతూ ప్రమాదకంగా ఉన్న లూజు లైన్ ను సరి చేయడం మొదలగునవి చేస్తామని, అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని, మరియు రైతులు భద్రత సూత్రాలను మరియువిద్యుత్ పొదుపు పాటించాలని కోరారు. ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని కోరుతు, ప్రయోగాత్మకంగా వారికి కెపాసిటరును మోటర్ దగ్గర అమర్చి చూపించి తగ్గిన కరెంటు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు.
ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల స్థానిక మాజీ సర్పంచి, ఎంపీటీసీ, స్థానిక పత్రిక విలేకరులు, ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ శాఖా పనితీరు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రైతులు తమ యొక్క సమస్యలను అధికారుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎ. సురేందర్ గారు, డివిజనల్ ఇంజనీరు, టెక్నికల్ , %ఎ%.బాబురావు, ఏడిఈ ముదిగొండ బి.బీంసింగ్, స్థానిక యం.శ్రీనివాస్ విద్యుత్ శాఖ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణ యాత్రకు కదలి రావాలి

టీ మీడియా, జులై 28, గోదావరి ప్రతినిధి:

సింగరేణి పరిరక్షణ యాత్రకు కార్మికులు అందరూ నడుం బిగించి విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అన్నారు. గోదావరిఖని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 29 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బెల్లంపల్లి కి చెందిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఈ యాత్రను ప్రారంభించనున్నారు. అక్కడి నుంచే ప్రారంభించిన యాత్ర ఈ నెల 31న గోదావరిఖనికి వరకు వస్తుందని, ఆర్ జి-1 పరిధిలోని గనుల్లో గేట్ మీటింగు, బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సాయంత్రం సమయంలో ప్రధాన చౌరస్తాలో బహిరంగ సభ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కన్యకాపరమేశ్వరికి గోరింటాకు పేరంటం

టీ మీడియా, జూలై 28, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఆర్యవైశ్య మహిళా విభాగం ప్రతినిధులు కన్యకాపరమేశ్వరి దేవికి సామూహిక గోరింటాకు పేరంటాన్ని నిర్వహించారు. ఆషాడ మాసం ఆదివారం సందర్భంగా శాంతి, సౌభాగ్యాల కోసం అమ్మవారికి ఎంతో పవిత్రమైన పూజలను చేశారు. ఈ క్రమంలోనే పలువురు మహిళల చేతులకు, వారి భర్తలు గోరింటాకు పెట్టారు.

రీజియన్ వ్యాప్త కార్మిక సమస్యలను పరిష్కరించాలి

• స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్

టీ మీడియా,జులై 28, ఖమ్మం :

తెలంగాణ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు-అనుబంధం) రీజన్ కమిటీ సమావేశం స్థానిక సిఐటియు ఆఫీస్ నందు 28.7.2024న బాణాల రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టినప్పటినుండి తెలంగాణ ఆర్టీసీకి మంచి ఆదరణ వచ్చిందని హర్షం వ్యక్తం చేస్తూ ప్రజల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని, కార్మికులపై విపరీతమైన భారం పడుతున్న దృష్ట్యా పని భారాన్ని తగ్గించాలని ఒక్కో కార్మికుడు రోజుకి 15 నుండి 16 గంటలు పనిచేస్తున్నారని పని భారాన్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మరో ముఖ్య అతిథి ఎస్.డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరంతరం కార్మికులకు అండగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉంటుందని కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తుందని తెలియజేశారు. ఈ సమావేశానికివిశిష్ట అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొదటినుంచి ఆర్టీసీ కార్మికులకు నిరంతరం అండగా సిఐటియు ఉన్నదని, ఆర్టీసీ కార్మికుల ప్రతి సమస్యపై రాబోయే రోజుల్లో సిఐటియుగా అనేక ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ మాట్లాడుతూ కొత్త బస్టాండులో కార్మికులకు రెస్ట్ రూమ్ లో బెడ్స్ మరియు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, ఇల్లందు డిపోలో డీజిల్ బంకు ఏర్పాటు చేయాలని, ఖమ్మం డిపోలో సింగిల్ క్రూ డ్యూటీలు మరియు వారానికి ఐదు డ్యూటీలు వరసన చేయించడం జరుగుతుందని కొన్ని డ్యూటీలు స్పెషల్ ఆఫ్ డ్యూటీలుగా చేసి పని గంటలలో వెసులుబాటు కల్పించాలన్నారు,ఈ కార్యక్రమంలో రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు , కోశాధికారి పర్వీన్, ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిల రోశయ్య , కోశాధికారి డి.సరిత, సత్తుపల్లి కార్యదర్శి కృష్ణారెడ్డి, మణుగూరు కార్యదర్శి కె.వి.రామారావు, కొత్తగూడెం శంకర్, జే.ఉపేంద్ర చారి, ఎస్.కే.నజీరుద్దిన్,డి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్చికల్లా బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

టీ మీడియా,జులై 28, గుంటూరు ప్రతినిధి : దేశవ్యాప్తంగా మార్చి 2025 నాటికి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జియో, ఎయిర్‌టెల్ సంస్థలు నిర్వహణ ఖర్చులు పెరిగాయన్న కారణంగా ఛార్జీలను 20 శాతం మేరకు పెంచాయని దీంతో మధ్యతరగతి ప్రజలు దేశంలో మూడో పెద్ద నెట్ వర్క్‌గా ఉన్న బిఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన చెప్పారు. ఈ మేరకు మార్చి నాటికి పూర్తిస్థాయిలో 4జి సేవలు అందరికీ అందుబాటులో వస్తాయన్నారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి రూ.80 వేల కోట్లు కేటాయింపులు జరిగాయన్నారు. అమరావతిలో కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి రూ.2500 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, పోలవరం రూ. 30 వేల కోట్లు, వెనకబడిన జిల్లాలకు నిధులు, విశాఖపట్నం- చెన్నై, హైదరాబాద్ %-% బెంగళూరు ఇండిస్ట్రియల్ క్యారిడార్లు ఏర్పాటుకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఒక్కొక్కరికి రూ. ఐదు లక్షలు వైద్య సదుపాయాలు, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, పట్టణ ప్రాంతాల్లో అమృత్ పథకం ద్వారానూ రాష్ట్రానికి సంబంధించి అధికంగా నిధులు వస్తాయన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతూరు నాగభూషణం, బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

-సీఐ బండారి కుమార్

టీ మీడియా,జులై28,ములుగు బ్యూరో :ములుగు జిల్లావెంకటాపురం మండలంలోని ఆదివారం సాయంత్రం పాత్ర పురం గ్రామపంచాయతీ పరిధిలోని వరద ముంపు ప్రభావిత లక్ష్మీపురం గ్రామాన్ని వెంకటాపురం సిఐ బండారి కుమార్ వారి ఆధ్వర్యంలో సందర్శించి అక్కడ నివసిస్తున్న 14 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గత వారం రోజుల నుంచి రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్తులను పరామర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్సై, కొప్పుల తిరుపతిరావు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

కుటుంబానికి అండగా ఉంటానని భరోసా

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, జులై 28, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో 22 వ వార్డు లో మరణించిన ఉందె కోటి సవరయ్య కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. వనపర్తి పట్టణంలో 22 వ వార్డుకు చెందిన ఉందె కోటి సవరయ్య అదివారం మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా స్థానిక కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ మరణించిన కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా, ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మన్యం రాజు, ఎర్ర మాక మన్యం, నాగరాజు, అందరు కలిసి మరణించిన ఉందే కోటి సవరయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా భరత్ భూషణ్..

టి మీడియా, జులై 28,హైదరాబాద్:

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా భరత్ భూషణ్ ఎన్నికయ్యారు. ఇప్పటి వరకూ ఛాంబర్ అధ్యక్షుడిగా పని చేసిన దిల్‌రాజు పదవీ కాలం ముగియడంతో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి ఠాగూర్ మధు, భరత్ భూషణ్ బరిలో దిగారు. ఉపాధ్యక్ష పదవికి అశోక్‌కుమార్, వైవీఎస్ చౌదరి మధ్య పోటీ జరిగింది. దాదాపు 46 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా భరత్ భూషణ్, ఉపాధ్యక్షుడిగా అశోక్ కుమార్ గెలిచారు. ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్ , డిస్ట్రిబ్యూటర్స్, స్టూడియో సెక్టార్ లోని 46 మంది సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టగా అధ్యక్ష బరిలో ఉన్న భరత్ భూషణ్‌కు 29 ఓట్లు, ఠాగూర్ మధుకు 17 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్ష బరిలో ఉన్న అశోక్ కుమార్‌కు 28 ఓట్లు, వైవీఎస్ చౌదరికి 18 ఓట్లు వచ్చాయి.గతేడాది నిర్మాతల విభాగం నుంచి దిల్ రాజు టీఎఫ్‌సీసీ అధ్యక్షుడిగా గెలుపొందారు. ఆయన పదవీకాలం ముగియడంతో మళ్లీ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ మధ్యకాలంలో తెలుగు సినీ ఇండస్ట్రీలోని ఎన్నికలు కూడా రాజకీయ ఎన్నికలను సైతం తలపించేలా కనిపిస్తున్నాయి.గతంలో మా ఎన్నికల విషయంలో కూడా ఇలాంటి పరిణామాలు చాలానే చూశాము. కానీ ఈసారి ఫిలిం ఛాంబర్ అధ్యక్ష పదవికి పంపిణీ రంగానికి చెందిన వారిని పెంచుకోవడం జరిగింది.

ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలి

టీ మీడియా, జులై 28, వనపర్తి బ్యూరో :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 112 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్నివనపర్తి లోని 12 వార్డు రాజునగరంలో బిజెపి నాయకులు రవి ఇంటి దగ్గర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం అధ్యక్షత వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ ప్రపంచంలో 75% శాతం పెద్ద పులులు మన దేశంలో ఉన్నాయని, చేనేత వస్త్రాలు ప్రతి ఒక్కరు ధరించాలని మరియు గ్రీన్ ఎనర్జీ గురించి వారు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , 28 వ వార్డు కౌన్సిలర్ %ూ%. మంజుల గోపాల్ యాదవ్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, నవీన్ చారి, 12 వార్డు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మికులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

టీ మీడియా,జులై 28, గోదావరిఖని ప్రతినిధి:

సింగరేణి రెండవ గని ప్రమాదంలో గాయపడిన కార్మికులు శంకర్, నోయల్ లను రామగుండం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆదివారం పరామర్శించారు. సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పలకరించి ఆరోగ్య పరిస్థితిని, ప్రమాద తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు.గాయపడిన కార్మికులకు మెరుగైన చికిత్స అందజేయాలని సింగరేణి అధికారులకు అధికారులకు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి తో పాటు రక్షణ చర్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రమాదాలకు సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే విధుల్లో నుంచి తొలగించాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వ్

అభివృద్ధి పనులు కు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

సకాలంలో పూర్తి కి ఆదేశాలు

టీ మీడియా,జులై 28,కూసుమంచి:
మండలంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపనలు చేశారు. పాలేరులో రూ. 15.00 లక్షల అంచనా వ్యయంతో 3 సైడ్ కాల్వల నిర్మాణం, రూ. 180.00 లక్షల అంచనా వ్యయంతో తుర్కగూడెం గ్రామంలో తుర్కగూడెం నుండి చింతలతాండ వరకు బిటి రోడ్ నిర్మాణం, రూ. 108.00 లక్షల అంచనా వ్యయంతో కిష్టాపురం గ్రామంలో తుర్కగూడెం నుండి కిష్టాపురం వరకు బిటి రోడ్ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పనులను చేపట్టి, అగ్రిమెంట్ ప్రకారం సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతాప్రమాణాలతో పనులు పూర్తి

చేయాలన్నారు. అధికారులు రోజువారి పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. రహదారి పనుల్లో గృహాలు ఉన్న చోట డ్రైన్ల పనులు పూర్తి చేయాలన్నారు. తుర్కగూడెం కూసుమంచి మార్గ మధ్యలో రైతులు, వ్యవసాయ కూలీలతో మంత్రి ముచ్చటించారు. వారి యోగక్షేమాలు తెలుసుకొని, వ్యవసాయ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. విత్తనాల, ఎరువుల లభ్యత, వ్యవసాయ అధికారులు సలహాలు ఇస్తున్నది, క్షేత్ర పర్యటనలు చేస్తున్నది అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతుండటంతో రైతులు ఆనందంగా వున్నారు.

అనంతరం మంత్రి, కూసుమంచి మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు రూ. 8 లక్షల 16 వేల 500 విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, కూసుమంచి తహసీల్దార్ సురేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఇస్తామన్నా హామీలు నెరవేర్చాలి

టీ మీడియా జులై 28,ఎండపల్లి:తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు,జగిత్యాల జిల్లా ఉద్యమకారుల కోఆర్డినేటర్ గాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రాజారాం పల్లి గ్రామంలోని స్వామి వివేకానంద కూడలి వద్ద ఉద్యమకారుల అమరవీరులకు ఇస్తామన్న హామీలకు వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఈ అసెంబ్లీ తీర్మానం చేయాలని ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం 250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్ సౌకర్యం తో పాటు గుర్తింపు కార్డు ఇవ్వాలని అమర వీరుల కుటుంబాలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కి ధర్మపురి నియోజకవర్గం ప్రభుత్వ విప్

అడ్లూరి లక్ష్మణ్ కుమార్,అమర వీరుల కుటుంబాలకు న్యాయం చేయాలనీ వివేకానంద విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఎండపల్లి మండల్ మహిళా అధ్యక్షురాలు జాడి విజయ,వెల్గటూర్ మండల్ ఉపాధ్యక్షురాలు నడిమెట్ల సత్యవతి తరాల విజయ,ముద్ద మనమ్మ,పాల్గొన్నారు.

గిడ్డంగుల కారేషన్ చైర్మన్ రాయలకు ఘన సన్మానం

టీ మీడియా,జులై 28, ఖమ్మం :
నగరం లోని గొరిల్లా పార్క్ లో ఖమ్మం గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాయలని వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రానైట్ అసోసియేషన్ నాయకుల తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.తాను ఎంత ఎదిగినా తన ఉన్నతికి కృషి చేసిన వారిని మార్చిపోనని ఆయన తెలిపారు. తనకు ఇంత ఘన సన్మానం చేసిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాయలని ఘనంగా సన్మానించిన నాయకులుసాధు రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమలో ఉన్న సమస్యలను, పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామని, పరిశ్రమలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు అలాగే మన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి పరిశ్రమలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మరియు గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

చెల్లిపై అత్యాచారం, తల్లి ముందే హత్య

-వెలుగులోకి దిగ్భ్రాంతికర విషయాలు..

టీ మీడియా,జులై 28, మధ్యప్రదేశ్: మధ్యప్రదేశ్ రేవాలో జరిగిన అత్యాచార ఘటన సంచలనం రేపుతోంది. 13 ఏళ్ల బాలుడు, 9 ఏళ్ల చెల్లిపై అత్యాచారం చేసి హత్య చేశాడు. పోర్న్ చూసి ఈ ఘటనకు పాల్పడ్డాడు. మొబైల్ ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూసి, పక్కనే పడుకున్న సోదరిపై అత్యాచారం చేశాడు. ఈ విషయాన్ని తన తండ్రికి చెబుతారని చెప్పడంతో హత్య చేశాడు. ఏప్రిల్ 24న జరిగిన ఈ ఘటనలో అనుమానితుల డీఎన్ఏలను పోలీసులు విశ్లేషించగా, చివరకు బాలిక ప్రైవేట్ పార్టులోని స్పెర్మ్ నిందితుడితో మ్యాచ్ అయింది. ఈ కేసులో నిందితుడు తన తప్పును ఒప్పుకున్నాడు.ఈ ఘటనలో దిగ్భ్రాంతి కలిగించే విషయం ఏంటంటే, ఈ కేసులో బాలుడిని రక్షించేందుకు తల్లితో పాటు అతడి ఇద్దరు అక్కలు అతడికి సహకరించారు. "ఏప్రిల్ 24న జావా పోలీస్ స్టేషన్ పరిధిలో తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారం చేసి, గొంతు కోసి చంపారు, ఆ తర్వాత పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలి మఅతదేహం ఆమె ఉన్న ఇంటి ప్రాంగణంలో కనుగొనబడింది. బాలిక నిద్రపోయిన సమయంలో ఈ ఘటన జరిగింది" అని ఎస్పీ వివేక్ సింగ్ చెప్పారు.13 ఏళ్ల బాలుడిని అతడి తల్లి, 17, 18 ఏళ్లు ఉన్న ఇద్దరు అక్కలు రక్షించే ప్రయత్నం చేశారు. నేరాన్ని కప్పిపుచ్చేందుకు సాయం చేసినట్లు అంగీకరించారు. బాలిక హత్య తర్వాత తన తల్లికి విషయం చెప్పాడు. అప్పటికే మేల్కన్న ఇద్దరు అక్కలు దర్యాప్తుని తప్పుదారి పట్టించేందుకు బెడ్‌పై మరకల్ని తొలగించారు. దర్యాప్తుని తప్పుదారి పట్టించేందుకు బాలికను విషపు పురుగు కరించిందని వారు పేర్కొన్నారు. ఆమె మఅతదేహాన్ని ప్రైవేట్ వైద్యుడి వద్దకు కూడా తీసుకెళ్లారు. చివరకు ప్రభుత్వం వైద్యుడి వద్దకు తీసుకెళ్లగా, బాలికపై అత్యాచారం, హత్య జరిగిందని తెలిపాడు. ఈ కేసులో దాదాపు 50 మందిని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

కుండపోత వర్షాలు

- 18 గ్రామాలకు తెగిపోయిన సంబంధాలు

టీ మీడియా,జులై 28, ఒడిశా :
ఒడిశాలో కుండపోత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో %% కొండచరియలు విరిగిపడటంతో మల్కన్‌గిరి జిల్లాలోని 18 గ్రామాలకు ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. దీనిపై అధికారులు మీడియాతో మాట్లాడుతూ %% మల్కన్‌గిరి జిల్లా కోరుకొండ బ్లాక్ పరిధిలోని బయపదర్ ఘాట్ రోడ్డులోని తుంబపదర్ గ్రామ సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో మల్కన్‌గిరి, కోరాపుట్‌లోని లమటాపుట్, నందాపూర్ ప్రాంతాల నుంచి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఉత్తర ఒడిశాలోని గంగా మైదానాల్లో అల్పపీడనం ప్రభావంతో%%. జూలై 31 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) బులెటిన్‌లో పేర్కొంది. ఆదివారం (నేడు) మల్కన్‌గిరి, కోరాపుట్, నబరంగ్‌పూర్, బోలంగీర్, నువాపాడా, సోన్‌పూర్, ఝుర్సుగూడ, సుందర్‌ఘర్, సంబల్‌పూర్, కియోంజర్, అంగుల్, డియోగర్, కలహండి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ కార్యాలయం తెలిపింది. ఆదివారం బంగాళాఖాతంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉండటంతో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారులు సూచించారు. బార్‌గఢ్, జార్సుగూడ, సుందర్‌ఘర్, నుపాడా, నబరంగ్‌పూర్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

కాంగ్రెస్ హైకమాండ్ కనుసన్నల్లోనే స్కామ్..

-సీఎం రాజీనామా చేయాలి

-కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

టీ మీడియా,జులై 28,ఢిల్లీ:ముడా స్కాం కర్నాటకతో పాటు జాతీయ రాజకీయాలను కుదిపేస్తోంది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ %-% ముడాలో భూములు కోల్పోయిన వారికి సైట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని.. 4వేల కోట్ల కుంభకోణం దీనివెనుక దాగి ఉందని బీజేపీ ఆరోపిస్తోంది.. దీనిపై అసెంబ్లీ వేదికగా గళం విప్పింది.. స్వయంగా సీఎం సిద్ధరామయ్య భార్యకు అప్పనంగా భూములు ఇచ్చేశారంటూ బీజేపీ ఆరోపిస్తోంది.. ఇదిలాఉంటే.. ముడా స్కాం ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ జడ్జ్‌తో విచారణకు ఆదేశించింది. పీఎన్ దేశాయ్ నేతృత్వంలో ఈ విచారణ జరుగుతుందని.. ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో.. ముడా కుంభకోణం ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేయాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. పార్లమెంట్ హౌస్ వెలుపల జోషి మీడియాతో మాట్లాడారు. ఈ కుంభకోణంలో నేరుగా ముఖ్యమంత్రి ప్రమేయం ఉందని, కేసును సీబీఐకి అప్పగించాలని ఆయన ఆరోపించారు.నీతి ఆయోగ్ సమావేశం తరువాత.. ఈ రోజు విద్యారంగానికి సంబంధించిన తదుపరి కార్యక్రమాన్ని ఎలా రూపొందించాలో వివరంగా చర్చించామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముడా స్కామ్ పై మాట్లాడుతూ కాంగ్రెస్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు.. ఇది అతిపెద్ద కుంభకోణం.. దీనిలో ముఖ్యమంత్రి.. మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల ప్రత్యక్ష ప్రమేయం ఉందన్నారు. రెండు పెద్ద కుంభకోణాలు జరిగాయని.. కాంగ్రెస్ నేతలు లోక్‌సభ ఎన్నికల కోసం డబ్బును బదిలీ చేశారని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలతో పూర్తి అవగాహనతో జరిగిందని.. దీనిపై రాహుల్ గాంధీకి కూడా పూర్తి అవగాహన ఉందంటూ పేర్కొన్నారు.

కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ సమావేశం

టీ మీడియా, జులై 28, వనపర్తి బ్యూరో : హైదరాబాద్ లో దిల్సుఖ్నగర్ ట్రైన్ రెస్టారెంట్ అదివారం టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ పెట్టం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు. వనపర్తి జిల్లాలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ పని చేస్తున్న ఎం దేవన్న యాదవ్ పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ

టీ మీడియా,జులై 28,ఖమ్మం రూరల్/కూసుమంచి/వైరాప్రతినిధి : అనారోగ్య సమస్యతో మరణించిన, చికిత్స పొందుతున్న పార్టీ శ్రేణుల ఇళ్ళకు వెళ్లి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూసుమంచి మండలం జుజుల్ రావు పేట గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు నాగండ్ల నరసింహారావు, రాజుపేట లో ప్రభాకర్ రెడ్డి సతీమణి మరణించగా వారి మృతదేహాల వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వైరా మండలం లో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటించారు. రెబ్బవరంలో భాస్కర్ నాయుడు తండ్రి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వల్లాపురం గ్రామంలో వేల్పుల రామారావుకు శస్త్ర చికిత్స జరగగా.. వారి నివాసానికి వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఖలీల్ నివాసానికి వెళ్లి.. ఇటీవల ఆయన తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, శ్రీను, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, ఎడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరద ముంపు ప్రాంతాల్లో అధికారుల, నాయకులు పర్యటన

టీ మీడియా,జులై 28,బూర్గంపాడు : మండలంలో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో ఆదివారం అధికారులు,నాయకులు కలిసి పర్యటించారు. బూర్గంపాడు సారపాక పరిధిలోగల గాంధీనగర్ ఎస్టీ కాలనీ,మోత పట్టి నగర్,వరద ముంపునకు గురైన ప్రాంతాలను,పొలాలను అధికారులు,నాయకులు కలిసి పరిశీ లించారు..ముంపుకు గురైన కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించి భోజన వసతిని కల్పించినట్లు అధికారులు తెలిపారు.పునరావాస కేంద్రంలో బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, టిఫిన్, భోజన వసతి కల్పించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.వరద గోదావరిని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఎవరూ అధైర్య పడద్దని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో..బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిదుద్దీన్ గారు, ఎంపీడీవో జమాలారెడ్డి గారు,ఎస్సై రాజేష్ , సారపాక ఈవో మహేష్ ,బూర్గంపాడు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి గారు,మాజీ సొసైటీ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి గారు, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి , డిసిసి మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ రామారావు ,ఇంగువ రమేష్ , నుసుము నాగిరెడ్డి గారు,జింకల దామోదర్ రెడ్డి గారు,బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి గారు, గుదె కృష్ణ ,కర్రీ కామేశ్వరి చౌదరి ,ఈశ్వర్ మణికంఠ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుట్టినరోజు వేడుకలు

టీ మీడియా, జులై 28, వనపర్తి బ్యూరో : ఆదివారం వనపర్తి నియోజకవర్గం బుద్ధారం గ్రామంలో మాజీ సర్పంచ్ అచ్చుత రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన గ్రామంతో పాటు నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించారని హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రైల్వే బోర్డు మాజీ సభ్యులుగా సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ గా పనిచేశారని సీనియర్ అడ్వకేట్ బుచ్చన్న అన్నారు. ఆయన 80వ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిపేట తిరుపతయ్య, టిపిసిసి కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్, జయ ప్రకాష్ , ప్రసాద్, గట్టు, చిరంజీవి, ఖాజా బాబా, పాష లు, కేక్ కట్ చేసి బొకే అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

శ్రీశైలం డ్యామ్‌కు పోటెత్తిన వరద..

-గేట్లు ఎత్తేందుకు సన్నాహాలు

టీ మీడియా,జులై 28, శ్రీశైలం :డ్యామ్ కు వరద పోటెత్తింది. గంట గంటకు పెరుగుతున్న వరద ఉధృతితో నిండుకుండను తలపిస్తోంది శ్రీశైలం డ్యామ్. ఎల్లుండి శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తాలని అధికారులు నిర్ణయించారు. ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో 4 లక్షల 69 వేల 522 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 62 వేల 847 క్యూసెక్కులుగా ఉంది. ఇక శ్రీశైలం డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 887 అడుగులు. అయితే ఇప్పటికే శ్రీశైలం డ్యామ్ ప్రస్తుత నీటిమట్టం 871.90 అడుగులకు చేరింది. ఇక కుడిగట్టు, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.ప్రాజెక్ట్ లోకి వరద ఉధృతి పెరుగుతూ ఉండటంతో గేట్లు ఎత్తేందుకు అధికారులు రెడీ అయ్యారు. ఎల్లుండి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ద్వారా గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. గేట్లు ఎత్తేందుకు నీటిపారుదల శాఖ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. జలశాయం రేడియల్ క్రష్ గేట్లు ఎత్తు దిగువున ఉన్న నాగార్జున సాగర్ కు నీటిని విడుదల చేయనున్నారు. ఎల్లుంటి ఉదయం 10 లేదా 11 గంటల సమయంలో క్రషర్ గేట్లు ఎత్తి నీటి దిగువకు తరలించే అవకాశం ఉంది. గతేడాది వర్షాభావ పరిస్థితుల వల్ల శ్రీశైలం డ్యామ్ క్రషర్ గేట్లు ఎత్తలేదు. ఈసారి దాదాపు 15, 20 రోజుల ముందే క్రషర్ గేట్లు ఎత్తే అవకాశం ఉంది.

ఉచిత దహన సంస్కారాలు చేపట్టాలి

టీ మీడియా, జులై 28, గోదావరిఖని ప్రతినిధి: గోదావరి నదీ సమీపాన ఉన్న హిందూ స్మశాన వాటికలో ఉచితంగా దహన సంస్కరాలు చేపట్టాలని రామగుండం స్వచ్ఛంద సంస్థ ఐక్యవేదిక నిర్వాహకులు మద్దెల దినేష్, 32 వ డివిజన్ కార్పొరేటర్ అయిత శివలు పేర్కొన్నారు. గోదావరిఖనిలోని హిందూ స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేవని, ఎవరైనా చనిపోతే వారి బంధువుల నుంచి రూ.15 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేస్తున్నారని, అసలే కుటుంబ సభ్యులు చనిపోయా రన్న అనే బాధ ఉంటే వారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా అంతక్రియలు నిర్వహించాల్సి ఉండగా ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా ఉన్నవారికి కాంట్రాక్టు ఇవ్వడంతో వారు ఇష్టానుసారంగా వసూలు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు మృతి చెందితే వారి వద్ద నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూళ్లకు పాల్పడుతూ ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. రూ.30 లక్షలు వెచ్చించి విద్యుత్ దహన సంస్కాల యంత్రం తీసుకువచ్చినప్పటికీ వినియోగం లేకపోవడంతో తుప్పుపట్టి శిథిలావస్తానికి చేరుకుందన్నారు. రూ.60 లక్షలతో చేపట్టిన షెడ్డు నిర్మాణం కూడా ఉపయోగంగా లేకపోవడం. సంబంధిత ప్రజా ప్రతినిధి, అధికారులు చొరవ తీసుకొని స్మశాన వాటికల్లో సౌకర్యాలు ఏర్పాటు చేసి, వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక సభ్యులు జక్కని శ్రీలత, కొమ్మ చందుయాదవ్, సుద్దాల అనురాజ్, నరేంద్ర, నజీమా, శ్రీలత, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

యాప్సెట్ కౌన్సిలింగ్ పోర్టల్ లో ఎస్బిఐటికి ఎటానమస్

టీ మీడియా,జులై 28, ఖమ్మం : ఇటీవల ఎస్బిఐటీ కళాశాలకు యూజీసీ న్యూఢిల్లీ వారు 10 సంవత్సరాల పాటు ఎటానమస్ హోదాను కేటాయించిన నేపథ్యంలో ఈ ఎటానమస్ హోదాను జేఎన్టీయూ హైదరాబాద్ వారు కూడా అప్రూవల్ చేయగా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వారు అప్సెట్ (ఎంసెట్) కౌన్సిలింగ్ పోర్టల్లో ఎస్బిఐటి కళాశాలను ఎటానమస్ గా గుర్తించడం జరిగినదిని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారుదీనికి ఆయన జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ బుర్రా వెంకటేశం, స్టేట్ కౌన్సిల్ అధికారులకు, ఎంసెట్ కన్వీనర్ శ్రీనివాస రావు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటానమస్ కళాశాలలో విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశం కలిగిందన్నారు. ఎటానమస్ హోదా వలన ఎస్బిఐటిలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉత్తమ అకాడమిక్స్, ట్రైనింగ్, పేరెన్నికగన్న బహుళ జాతి సంస్థలలో అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అని అన్నారు. కావున విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఎంసెట్ కౌన్సిలింగ్ లో ఎస్బిఐటీ కళాశాలను తమ తొలి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు.

తెలంగాణ కొత్త గవర్నర్ గా జిష్ణుదేవ్ వర్మ..

టీ మీడియా, జులై 28, న్యూఢిల్లీ. : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తొమ్మిది రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితుల య్యారు.ఇక హరిబౌ కిషన్ రావు బాగ్డే రాజస్థాన్ గవర్నర్‌గా, , ఓమ్ ప్రకాశ్ మాథూర్ సిక్కిం గవర్నర్‌గా, సంతోష్ కుమార్ గంగ్వార్ జార?ండ్ గవర్నర్‌గా, రామెన్ దేకా ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా, సీహెచ్ విజయ్ శంకర్ మేఘాలయా గవర్నగా నియమితులయ్యారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్‌గా, అస్సాం గవర్నర్‌గా ఉన్న గులాబ్ చంద్ కటారియా పంజాబ్ గవర్నర్‌గా, చంఢీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమితులయ్యారు. సిక్కిం గవర్నర్‌గా ఉన్న లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా నియమితులయ్యారు. లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యకు మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ..

తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన ఆయనతే ప్రస్తుత ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్థానంలో రానున్నారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ 1957 ఆగస్టు 15న జన్మించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. 2018-23 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, త్రిపుర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.

కమీషన్ల కోసమే బీఆర్ఎస్ ప్రాజెక్టులు నిర్మించింది..

-మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

టీ మీడియా,జులై 28,హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. క్షేతస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పనులు చేపట్టాలని సూచించారు. ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్

జగనన్న పథకాల పేర్లు మారాయ్

-పవన్ కల్యాణ్ ఏమన్నారంటే..

టీ మీడియా,జులై 28, అమరావతి:ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం హయాంలో జగన్ మోహన్ రెడ్డి తనపేరుపై అమలు చేసిన పథకాల పేర్లను కూటమి ప్రభుత్వం మార్చేసింది. ఆ పథకాలకు కొత్త పేర్లను పెట్టింది. వైసీపీ హయాంలో విద్యాశాఖలో అమలుచేసిన పలు పథకాల్లో జగనన్న పేరుతో అమలు చేశారు. జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, మనబడి నాడు –నేడు, స్వేచ్ఛ, జగనన్న ఆణిముత్యాలు వంటి పేర్లతో పథకాలను అమలు చేశారు. ప్రస్తుతం ఆ పథకాల పేర్లను మార్చుతూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సదరు పథకాల పెట్టిన నూతన పేర్లను ప్రకటించారు.మంత్రి నారా లోకేశ్ ఎక్స్ లో పోస్టు ప్రకారం.. అయిదేళ్లపాటు గత ప్రభుత్వం భ్రష్టుపట్టించిన విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలని చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. ఇందులో భాగంగా తొలుత గత ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి పేరుతో ఏర్పాటుచేసిన పథకాల పేర్లకు స్వస్తి చెబుతున్నాం. విద్యారంగంలో విశేష సేవలందించిన భరతమాత ముద్దుబిడ్డల పేర్లను ఆయా పథకాలకు నామకరణం చేసి సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించామని లోకేశ్ తెలిపారు. దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్ఫూర్తితో నూతన పథకాల పేర్లను ప్రకటిస్తున్నామని అన్నారు.

జగనన్న అమ్మ ఒడి	తల్లికి వందనం
జగనన్న విద్యా కానుక	సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర
జగనన్న గోరుముద్ద	డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం
మన బడి నాడు - నేడు	మన బడి - మన భవిష్యత్తు
స్వేచ్ఛ	బాలికా రక్ష
జగనన్న ఆణిముత్యాలు	అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం

పవన్ కల్యాణ్ ఏమన్నారంటే..

భావి తరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు పవన్ అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకొన్నారు. ఆ దుస్సంప్రదాయానికి మంగళంపాడి విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలు అమలు మంచి పరిణామం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు

-లాల్ దర్వాజాలో ఘనంగా బోనాలు

-పట్టువస్త్రాలుసమర్పించిన మంత్రి కోమటి రెడ్డి

టీ మీడియా,జులై 28, హైదరాబాద్ : ఆషాడమాసం బోనాలు సందర్భంగా ఈ వారం పాతబస్తీ లాల్ దర్వాజాలో బోనాలు పండగ జరుగుతుంది. దీంతో పాతబస్తీలో పండగ వాతావరణం నెలకొంది. లాల్ దర్వాజాలోని సింహవాహిని మహాంకాళి అమ్మవారి, అలాగే అక్కన్న, మాదన్న ఆలయాలు వద్ద ఉదయం నుంచే భక్తులు చేరుకుని బోనాలు సమర్పిస్తున్నారు. భారీ సంఖ్యలో నగర ప్రజలు వచ్చి మహంకాళీ అమ్మవారితోపాటు అకన్న, మాదన్నలకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దీంతో ఆ రెండు ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది.

పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం

పాతబస్తీ లాల్ దర్వాజాలో బోనాలు పండగ సందర్భంగా సింహవాహిని మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరుఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి వద్ద భట్టి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనలతోపాటు అమ్మవారి ప్రసాదం అందజేశారు.

ప్రత్యేక క్యూ ద్వారా బోనాల సమర్పిస్తున్న మహిళలు

అమ్మవారికి బోనాలు సమర్పించడం కోసం మహిళలకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రత్యేక క్యూ లైన్ ద్వారా అమ్మవారి ఆలయానికి వెళ్లి మహిళలు బోనాలు సమర్పిస్తున్నారు. భక్తుల తోపులాట లేకుండా పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. అక్కన్న, మాదన్న ఆలయంలో కూడా మహిళలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

2000 మందితో భారీ బందోబస్తు

పాతబస్తీలో పండగ సందర్భంగా సుమారు రెండు వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ట్రాఫిక్ ఆంక్షలు కూడా విధించారు. బోనాల నేపథ్యంలో ఫలక్ నుమా, చార్మినార్, మీర్ చౌక్, బహదూర్ పురా, పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాలతోపాటు నయాపూల్ నుంచి అక్కన్న మాదన్న టెంపుల్ వరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. సింహవాహిని శ్రీ మహాంకాళి లాల్ దర్వాజా టెంపుల్ రోడ్ వైపు నెహ్రూ విగ్రహం లాల్ దర్వాజా నుంచి ట్రాఫిక్ అనుమతించడం లేదు. హిమ్మత్ పూరా, షంషీర్ గంజ్ వైపు నుంచి వచ్చే వాహనాలను నాగుల చింత, గౌలిపురా వైపు మళ్లించారు. చాంద్రాయణగుట్ట, కందికల్ గేట్, ఉప్పుగూడ వైపు నుంచి వచ్చే వెహికిల్స్ ను లాల్ దర్వాజా వైపు అనుమతించడం లేదు. ఛత్రినాక ఔట్ పోస్ట్ దగ్గర గౌలిపుర, నాగుల చింత వైపు వాహనాలను మళ్లిస్తున్నారు.

పట్టువస్త్రాలు సమర్పించిన కోమటిరెడ్డి

చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి వద్ద కోమటిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనలతోపాటు అమ్మవారి ప్రసాదం అందజేశారు.

క్యూఆర్ కోడ్ తో 'క్యూకు చెక్'

- సర్కార్ దవాఖానల్లో పేషెంట్లకు వెసులుబాటు
- ఓపీ రిజిస్ట్రేషన్ కు యాప్ తెచ్చిన కేంద్రం
- మొబైల్ కు వెంటనే రిజిస్ట్రేషన్ నంబర్

టీ మీడియా, జులై 28, నల్లగొండ:ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్స కోసం వచ్చే రోగులకు సాంకేతికత దన్నుగా నిలుస్తుంది. వేగవంతమైన సేవలను అందించడమే లక్ష్యంగా ఆధునికతకు అధికారులు ప్రాధాన్యత కల్పించారు. అవుట్ పేషంట్ (ఓపి) నమోదు ప్రక్రియలో (అభ) ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ యాప్ అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటివరకు (ఈహెచ్ఎంఐఎస్) ఈ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం విధానంలో రోగులు క్యూ పద్ధతిలో ఓపి చీటీలను తీసుకునే విధానం కొనసాగుతుంది. సాంకేతికతను మరింత సులభతరం చేసేందుకు నూతనంగా అభ యాప్ అందుబాటులోకి తెచ్చారు. దీంతోసర్కార్ దవాఖానల్లో ఓపీ కోసం క్యూ లైన్ లో నిలబడి గంటల కొద్దీ ఎదురుచూసే పరిస్థితుల కు ఇక చెక్ పడనుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం అభ యాప్ ద్వారా ఓపీ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ప్రతి దవాఖానకు కేటాయించిన ఒక క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి టోకెన్ నంబర్ పొందాలి. ఇందుకు మొదటిసారి ఆస్పత్రి కి వెళ్తే.. ఓపీ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ క్యూఆర్ కోడ్ ను ఫొటో తీసుకుని మొబైల్ సేవ్ చేసుకుంటే.. మరోసారి దవాఖానకు వెళ్లకుండానే ఇంటివద్ద నుంచే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉంది. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ రిజిస్టర్ అయి ఓపీ నంబర్ తీసుకోవచ్చు.

ప్రజల్లో అవగాహన లేక..

ఆయుష్మాన్భారత్ డిజిటల్ మిషన్ ద్వారా కేంద్రం (అభ) యాప్ను తీసుకొచ్చింది. దీనిని తెచ్చి చాలా రోజులు అవుతుండగా.. ప్రజల్లో సరైన అవగాహన లేకపోగా వినియోగించేవారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. గత మూడు నెలల నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సేవలు అందుబాటులో ఉన్నాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తో పాటు నాగార్జునసాగర్, రామన్నపేట, దేవరకొండ, బోనగిరి, సూర్యాపేట, హుజూర్నగర్, మిర్యాలగూడ, దవాఖానల్లో యాప్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్ప టికే ఆయా దవాఖానల నుంచి అభ నంబర్ పొందారు. యాప్ పై సరైన అవగాహన పెంచేందుకు దవాఖానల ఓపీ కౌంటర్ వద్ద సంబంధిత సిబ్బంది రోగులకు యాప్ గురించి అవగాహన కల్పిస్తున్నారు.యాప్ ను ఇన్ స్టాల్ చేసి రిజిస్టర్ చేస్తున్నారు. అయితే ఈ యాప్ ద్వారా రోగులకు సమయం ఆదా కావడమే కాకుండా మెడికల్ కార్డులు కూడాయాప్ లోనే లభిస్తాయి. పేషెంట్ కు కేటాయించిన అభ నంబర్ ఎంటర్ చేయడం చేస్తే డాక్టర్లు, రోగి మెడికల్ హిస్టరీ ఈజీగా తెలుసుకోవచ్చు. అలాగే పేషెంట్ కు డాక్టర్ మధ్య కమ్యూనికేషన్ కూడా పెరుగుతుంది.

ఇలా యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలి

ముందుగా మొబైల్ ప్లే స్టోర్లోకి వెళ్లి (అభ) యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా రిజిస్టర్ అవ్వాలి. అనంతరం మొబైల్నంబర్ ఎంటర్ చేస్తే ఓటీపీ వస్తుంది. ఆ నంబర్ ను ఎంటర్ చేయగానే ఒక యూనిక్ నంబర్ తో మన అభ కార్డ్ క్రియేట్ అవుతుంది. ఇంటర్ పేస్ లో కనిపించే స్కానర్, ఆప్షన్సె సెలెక్ట్ చేసుకోవాలి. కెమెరా, గ్యాలరీ నుంచి దవాఖాన స్కానర్ ను స్కాన్చేసి ఓపీ డీటెయిల్స్ ఎంటర్ చేయాలి. అనంతరం దవాఖానకు టోకెన్ నంబర్ వస్తుంది. దానిని ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద చూపించాలి. ఇలా దవాఖానలో క్యూలైన్ లో నిలబడాల్సిన అవసరం లేకుండా పేషెంట్ కు ఓపీ ఇస్తారు.

ఆగస్టులో బ్యాంకులకు భారీగా సెలవులు..

టీ మీడియా, జులై 28, హైదరాబాద్ : గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రతి ఒక్కరూ బ్యాంకు లావాదేవీలు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక టెక్నాలజీతో చెల్లింపులన్నీ ఆన్లైన్లోనే సాగుతున్నాయి. రూపాయి నుంచి రూ.లక్షల వరకూ క్షణాల్లో డిజిటల్ పేమెంట్స్ రూపంలో తేలిగ్గా జరుగుతున్నాయి. అయినా కస్టమర్లు ఒక్కోసారి బ్యాంకు శాఖను సంప్రదించాల్సి రావచ్చు. ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతి నిమిషం కూడా విలువైనదే. కనుక బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చినప్పుడు సదరు బ్యాంకు శాఖ తెరిచి ఉంటుందా..? లేక సెలవు పెట్టాలా? అన్న విషయాలు తెలుసుకున్నాకే బ్యాంకుకు వెళ్లే పని చూసుకోవాలి. ఇక 2024లో మరో నెల మరో మూడు రోజుల్లో చరిత్ర కాలగర్భంలో కలిసిపోతున్నది. గురువారం నుంచి ఆగస్టు నెల ప్రారంభం కానున్నది, వచ్చే నెలలో ఐదు ఆదివారాలు, రెండు శనివారాలు కలిపి మరో ఆరు రోజులకు బ్యాంకులకు జాతీయ సెలవు. ఇవి కాకుండా మరో ఏడు రోజులు దేశవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల్లో సెలవులు ఉన్నాయి.. ఆ సెలవుల గురించి ముందస్తుగా బ్యాంకులు సమాచారం ఇస్తాయి.ఆగస్టు 2024లో బ్యాంకుల శాఖలకు సెలవులు ఇలాఆగస్టు 3 (శనివారం) %-% కెర్ పూజ %-% త్రిపురలో బ్యాంకులకు సెలవు ఆగస్టు 8 (గురువారం) %-% టెండాంగ్ లో రమ్ ఫాత్ %-% సిక్కింలో బ్యాంకులకు సెలవు.ఆగస్టు 3 (శనివారం) %-% ప్యాట్రియట్ డే %-% మణిపూర్ లో బ్యాంకుల మూత.ఆగస్టు 4 (ఆదివారం) %-% దేశమంతా సెలవు,ఆగస్టు 10 (శనివారం) %-% రెండో శనివారం సందర్భంగా దేశమంతా బ్యాంకులకు సెలవు.ఆగస్టు 11 (ఆదివారం) %-% దేశమంతా సెలవుఆగస్టు 15 (గురువారం) %-% దేశ స్వాతంత్ర్య దినోత్సవం లేదా పార్శీ నూతన సంవత్సరం %-% దేశంలోని బ్యాంకులన్నింటికీ సెలవు.ఆగస్టు 18 (ఆదివారం) %-% దేశమంతా బ్యాంకులకు సెలవు .ఆగస్టు 19 (సోమవారం) %-% రక్షా బంధన్ / ఝులానా పౌర్ణమి / బిర్ బిక్రమ్ కిశోర్ మానిక్యా బహదూర్ జయంతి %-% త్రిపుర, గుజరాత్, ఒడిశా, ఉత్తరాఖండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు.ఆగస్టు 20 (మంగళవారం) %-% శ్రీ నారాయణ గురు జయంతి %-% కేరళలో బ్యాంకులకు సెలవు.ఆగస్టు 24 (శనివారం) %-% నాలుగో శనివారం సందర్భంగా దేశవ్యాప్తంగా సెలవు.ఆగస్టు 25 (ఆదివారం) %-% దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవుఆగస్టు 26 (సోమవారం)ఆగస్టు 31 (ఆదివారం) %-% దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.ఈ రాష్ట్రాల్లో మూడు రోజుల వీకెండ్ఆగస్టు 26న సోమవారం జన్మాష్టమి సందర్భంగా బ్యాంకులకు సెలవు ప్రకటించింది ఆర్బీఐ. దీంతో ఆగస్టు 24న నాలుగో శనివారం, 25న ఆదివారం తర్వాత సోమవారం కూడా సెలవు కావడంతో వరుసగా మూడు రోజులు బ్యాంకులకు సెలవు. గుజరాత్, ఒడిశా, చండీగఢ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, సిక్కిం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, జమ్ము, ఉత్తరప్రదేశ్, బెంగాల్, బీహార్, ఛత్తీస్ గఢ్, జార?ండ్, మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్, శ్రీనగర్ పరిధిలో ఆగస్టు 24,25, 26 తేదీల్లో వరుసగా బ్యాంకులకు సెలవు ప్రకటించింది ఆర్బీఐ.

సాంస్కృతిక, వారసత్వ సంపద పరి రక్షణ ప్రభుత్వ బాధ్యత

-ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి

టీ మీడియా,జులై 28, హైదరాబాద్: తెలంగాణ సాంస్కృతిక, వారసత్వ సంపద పరిరక్షణను ప్రజా ప్రభుత్వం ఒక బాధ్యతగా భావిస్తుందని, అందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతుందని ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.హైదరాబాద్లోని ప్రసిద్ధ కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్ పునరుద్ధరణ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ సహకారంతో ఈ పునరుద్ధరణ ప్రాజెక్ట్ చేపట్టారు. శాతవాహనులు, కాకతీయులుకుతుబ్ షాహీలు.. ఇలా వేల ఏండ్ల పాటు ఆయా రాజ్యాలు తెలంగాణపై తమదైనా ప్రత్యేక సాంస్కృతిక ముద్రను వేశాయని ముఖ్యమంత్రి అన్నారు.వీటితో పాటు వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు వంటివి వాస్తు అద్భుతాలకు మన తెలంగాణ నిలయంగా ఉందని గుర్తుచేశారు.శతాబ్దాలుగా హైదరాబాద్ నగరం 'గంగా–జమునా తెహజీబ్'గా బహుళ జాతులు, సంస్కృతుల మేళవింపుతో సామరస్యాన్ని, సహజీవనాన్ని చవి చూసిందని, ఈ సాంస్కృతిక వారసత్వం మనల్ని సగర్వంగా ఉంచుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్ పరిరక్షణలో వారి సహకారానికి, ఉదారతకు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ ప్రజల తరపున ముఖ్యమంత్రి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు, ఎంపీ శ్రీ అసదుద్దీన్ ఓవైసీ, శ్రీ ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్, ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ముఖ్యులు ఎల్లా న్నా న్నారు.

హెరిటేజ్ పార్క్లో మొక్కలు

నగరంలోని కుతుబ్షాహీ హెరిటేజ్ పార్క్లో అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుతుబ్షాహీ టూంబ్స్ను సీఎం రేవంత్రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పరిశీలించారు. సీఎం అక్కడ మొక్క నాటి హరిత స్ఫూర్తిని చాటారు. 2013లో కుతుబ్షాహీ వారసత్వ సంపద పరిరక్షణ ప్రాజెక్టును అగాఖాన్ ఫౌండేషన్ చేపట్టింది. రాష్ట్ర సాంస్కృతిక శాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టంపై అవగాహన

టీ మీడియా,జులై 28, ఖమ్మం :

ఎంబి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ యొక్క సర్వసభ్య సమావేశము అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించడమైనది. ప్రధమముగా గజేంద్రుల నాగేశ్వరరావు గారు అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. అధ్యక్షుల వారి ఉపన్యాసంలో డాక్టర్ వెలిగేటి గారు వయోవృద్ధులు పోషణ సంరక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. తదుపరి సంఘం ఇప్పటివరకు 276 మంది వయోవృద్ధుల పోషణ భృతికి పరిష్కారము చేయమైనది. ఎక్కువ శాతం భూములు, పంపకాలు ఉన్న వాటిని ట్రిబ్యునల్ కోర్టులో నమోదు చేయించనైనది. కొన్ని కేసులను కూడా సభికులకు వివరించారు. తదుపరి ప్రధాన కార్యదర్శి సాధినేని జనార్దన్ రావు సంఘము చేపట్టిన కార్యక్రమాలు, యాత్రలు పుణ్యక్షేత్రాల దర్శనం వివరాలను సభికులకు తెలియజేసి, ఎక్కువ సంఖ్యలో వయోవృద్ధులను సంఘములోనికి ఆహ్వానించారు. పిదప కోశాధికారి గత కొన్ని సంవత్సరములలో జరిగిన ఖర్చుల వివరాలను సభకు తెలియపరచి ఆమోదం పొందారు. అతిథులలో శ్రీ రాయల వెంకటేశ్వర్లు గారు మేడేపల్లి మండల అధ్యక్ష హోదాలో తాము చేసిన కార్యక్రమాలను వివరించారు. భవిష్యత్తులో వృద్ధుల సంఖ్య రెట్టింపు అవుతున్నందున వృద్ధులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పోషణ, వసతుల గురించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా నేలకొండపల్లి మండల అధ్యక్షులు శ్రీ ఉన్నం వెంకయ్య గారు తను సర్పంచ్ గాను, స్వతంత్ర సమర యోధుల రాష్ట్ర అధ్యక్షులుగా చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వీరమల్ల మున్నయ్య గారు జిల్లా సంక్షేమ అధికారి (రిటైర్డ్) సంస్థ నిర్వహించుచున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రత్యేకంగా సాధించిన డే కేర్ సెంటర్ వ్యాయామ పరికరాల సేకరణ ఉపయోగం పెద్దలకు వివరించి అభినందించారు. తదుపరి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికకు ఎన్నికల అధికారిగా, విధులు నిర్వహించి సేవా సంఘాలు ఎప్పుడు ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని కోరారు. తదనుగుణంగా సభ ఆమోదం తేలుపుగా సంఘ సభ్యులను సంప్రదించి నూతన కార్యవర్గాన్ని ప్రకటించి, అభినందనలు తెలిపారు. సభలో శాస్త్రవేత్తలను, సీనియర్ సిటిజన్స్ ను సన్మానించారు. వారిలో రాయల వెంకటేశ్వర్లు గారు, ఉన్నం వెంకయ్య, మేకల బిక్షమయ్య, వి. మున్నయ్య శ్రీనివాసరావు అసోసియేట్ ప్రొఫెసర్, ఝాన్సీ రాణి, జాల శ్రీలక్ష్మి, ఎం సుబ్బయ్య, డాక్టర్ సుశీల, డాక్టర్ విజయలక్ష్మి గార్ల ను సన్మానించారు. తదుపరి ఎన్నికల అధికారి కార్యవర్గ వివరాలు ప్రకటించారు. అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు ఏం సుబ్బయ్య, జి సూర్యప్రకాష్ రావు, కేదాసు నరసయ్య, మూలగుండ్ల శ్రీహరి ప్రధాన కార్యదర్శి సాధినేని జనార్దన్ రావు, కోశాధికారి కొత్త సత్యనారాయణరెడ్డి కార్యదర్శులు గుడ్ల వీరభద్రం, జే, ఉపేందర్ రెడ్డి అనాసి రాధాకృష్ణ, జల్లా వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు ఆకుల లక్ష్మీనారాయణ, దుగ్గినేని శ్రీనివాసరావు, గజేంద్రుల నాగేశ్వరరావు, టి. జనార్దన్ రావు టి. జగన్ మోహన్ రావు మధ్యవర్తి అధికారి ఖాతా రాఘవయ్య, కార్యవర్గ సభ్యులు వందన సమర్పణతో సభ ముగించ నైనది.

మొదటి పేజీ తరువాయి.....

ఢిల్లీ కోచింగ్ సెంటర్ విపత్తుపై ముఖ్యమంత్రి ఆరా

దేశరాజధాని ఢిల్లీలో ఓల్డ్ రాజేంద్ర నగర్ ప్రాంతంలో గల సివిల్స్ కోచింగ్ సెంటర్ భవంతిని వరద ముంచెత్తడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాతీశారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్తో మాట్లాడిన సీఎం గారు ఘటన వివరాలు అడిగి, తెలంగాణ వాసులు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించారు.ఈ ఘటనలో తెలంగాణ వాసులు ఎవరూ లేరని తెలిపిన రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్.. మృతుల్లో ఒకరైన తానియా సోని బీహార్ రాష్ట్రానికి చెందిన విద్యార్థిని అని, ఆమె తండ్రి విజయ్ కుమార్ గారు సింగరేణి సంస్థలో సీనియర్ మేనేజర్గా మంచిర్యాలలో పని చేస్తున్నారని ముఖ్యమంత్రికి తెలియజేశారు.బాధలో ఉన్న విజయ్ కుమార్ గారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని రెసిడెంట్ కమిషనర్ను ముఖ్యమంత్రి ఆదేశించారు. తానియా సోని మృతదేహాన్ని బీహార్ తరలించడానికి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకుంటున్నారని, అవసరమైన సహాయం అందిస్తామని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ముఖ్యమంత్రి గారికి తెలియజేశారు.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు , విలేకరులు కావలెను.
విలేకరులు కావలెను.
Regd. No. 100/20
T MEDIA
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365